కురుమూర్తి ఆలయాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జీఎంఆర్

● ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

దేవరకద్ర రూరల్(చిన్న చింతకుంట), అక్టోబర్ 26 : పాలమూరు జిల్లాలోని పేదల తిరుపతిగా పిలువబడే శ్రీకురుమూర్తి స్వామి ఆలయాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అన్నారు. శనివారం చిన్నచింతకుంట మండలంలోని కురుమూర్తి స్వామి ఆలయ పాలకమండలి ప్రమాణస్వీకార కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం జిల్లా దేవాదాయ సహాయ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు, కార్యనిర్వహణ అధికారి మదనేశ్వర్‌రెడ్డి సమక్షంలో పాలక మండలి చైర్మన్ గోవర్ధన్‌రెడ్డి, ప్రధాన అర్చకుల తోపాటు 13 మంది ధర్మకర్తలచే ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వామివారి బ్రహ్మోత్సవాలకు వివిధ ప్రాంతాల నుంచి లక్షలాదిగా భక్తులు తరలివస్తారని, వారికి సరైన చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ఆలయ చైర్మన్ గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ ఆలయ చైర్మన్‌గా బాధ్యతలతో స్వామివారికి సేవలు చేసే అదృష్టం దొరికిందన్నారు. ఆలయాభివృద్ధికి కృషి చేస్తానన్నారు. అలాగే రైతులు పండించిన ధాన్యానికి ప్రభుత్వం వ్యవసాయ మార్కెట్ యార్డు, సింగిల్‌విండో, ఐకేపీల ద్వారా కొనుగోలు చేస్తున్న కేంద్రాల్లోనే మద్దతు ధర లభిస్తుందని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అన్నారు. శనివారం చింతకుంట మండలంలోని పలు కార్యక్రమాల్లో ఎమ్మెల్యే హాజరయ్యారు. ముందుగా నెల్లికొండిలో ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. అనంతరం చింతకుంట మండల కేంద్రం లో వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు.

సమస్యలను పరిష్కరించాలి

దేవరకద్ర, అక్టోబర్ 26 : మండలంలోని జీన్సురాలలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ శనివారం ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డికి గ్రామస్థులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ గ్రామంలో పలు సమస్యలున్నాయని వాటిని వెంటనే పరిష్కరించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. గ్రామంలో ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరగా త్వరలో కమ్యూనిటీ హాల్‌కు నిధులు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో నరహరి, నాగరాజు, సుదర్శన్ గౌడ్ ఉన్నారు.

సంక్షేమ పథకాలను అమలు పర్చాలి

● ఎంపీ డీకే అరుణ

సమావేశంలో వివరాలు సేకరిస్తున్న ఎంపీ డీకే.అరుణ

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, అక్టోబర్ 26 : పాలమూరు అభివృద్ధే లక్ష్యంగా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో ముందుకు సాగుతూ సంక్షేమ పథకాల అమలు పర్చాలని ఎంపీ డీకే అరుణ కోరారు. శనివారం కలెక్టరేట్‌లో జిల్లా అభివృద్ధి, సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశాన్ని ఎంపీ అధ్యక్షత నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు క్షేత్ర స్థాయిలో సక్రమంగా అమలు జరిగేలా చూడాల్సిన బాధ్యత అధికారులదే అని పేర్కొన్నారు. పథకాల అమలులో రాజకీయాలకు చోటు ఇవ్వొద్దని, పక్షపాతం ప్రదర్శించొద్దని సూచించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు ముద్ర, విశ్వకర్మ రుణాలు, ఆయుష్మాన్ భారత్, పీఎం ఆవాస్ యోజన, కిసాన్ సమ్మాన్ యోజన, సీఆర్ఎఫ్ రహదారుల నిర్మాణాలు తదితర అంశాలపై సమీక్షించారు. చైతన్య సదస్సులు నిర్వహించాలని ఆన్‌లైన్‌లో దరఖాస్తు ఏవిధంగా చేసుకోవాలనే అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. బీఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్‌ను మరింత విస్తరించాలన్నారు. జాతీయ రహదారి 167 పనులపై సమీక్షించారు. గ్రామ పంచాయతీలన్నింటినీ భవనాలు ఉండేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. అలాగే మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పథకాలు కొత్తగా ప్రారంభించినా, అమలు చేసినా ఆయా సమాచారం స్థానిక ఎమ్మెల్యేలు, ఎంపీలకు తప్పకుండా సమాచారం ఇవ్వాలన్నారు. ముద్ర రుణాలు సక్రమంగా ఇవ్వడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కలెక్టర్ విజయేందిర బోయి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్‌రావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రభాకర్‌రెడ్డికి కేక్ తినిపిస్తున్న మాజీ మంత్రి లక్ష్మారెడ్డి

ప్రజల మనసులు గెలిచిన వారే నాయకుడు

● మాజీ మంత్రి లక్ష్మారెడ్డి

బాలానగర్, అక్టోబర్ 26 : ప్రజల మనసులు గెలిచిన నాయకుడే ప్రజా నాయకుడవుతాడని మాజీ మంత్రి లక్ష్మారెడ్డి అన్నారు. డీసీఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా శనివారం బాలానగర్ మండలం పెద్దాయపల్లి వద్ద నిర్వహించిన వేడుకల్లో మాజీ మంత్రి లక్ష్మారెడ్డి, దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ప్రభాకర్‌రెడ్డి పుట్టిన రోజువేడుకలను ఉమ్మడి జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు, అభిమానులు ఉత్సాహంగా నిర్వహించారు. రాజాపూల్ నుంచి బాలానగర్ వరకు ప్రభాకర్‌రెడ్డిని ఊరేగించారు. ఈ సందర్భంగా జాతీయ రహదారిపై బాలానగర్ మండల కేంద్రంలో ప్రభాకర్‌రెడ్డిని అభిమానులు గజమాలతో సన్మానించారు. అనంతరం కేక్ కట్ చేసి మాజీ మంత్రి లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ప్రభాకర్‌రెడ్డికి తినిపించారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ యాదయ్య, మాజీ ఎంపీపీలు, మాజీ జెడ్పీటీసీ మోహన్‌నాయక్, శ్రీశైలం యాదవ్, శ్రీనివాసరావు, వెంకటాచారి, లింగూనాయక్, యాదయ్య, గోపాల్‌రెడ్డి, జగన్‌నాయక్, వెంకటేశ్‌నాయక్ పాల్గొన్నారు.

'పశుగణన పకడ్బందీగా నిర్వహించాలి'

పాలమూరు, అక్టోబర్ 26 : 21వ జాతీయ పశుగణనను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి మధుసూదన్ గౌడ్‌అన్నారు. శుక్రవారం రాత్రి కలెక్టర్ విజయేందిర బోయిఅందుకు సంబంధించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లాలో శనివారం నుంచి వచ్చే సంవత్సరం 2025 ఫిబ్రవరి వరకు ఈ కార్యక్రమాన్ని పశువైద్యశాఖ అధికారులు నిర్వహిస్తారన్నారు. ఈ గణనకు ఏర్పాటు చేసిన సిబ్బంది గ్రామాల్లోని ప్రతి ఇంటికి వెళ్లి ఇంటి యజమాని తోపాటు ఎన్ని అవులు, గేదెలు, మేకలు, గొర్రెలు, కోళ్లు మరియు వివిధ రకాల వాటి వివరాలను సేకరించనున్నట్లు తెలిపారు. పశుగణనకు ప్రజలు సహకరించాలని సూచించారు.

పీయూలో వ్యాసరచన, ఉపన్యాస పోటీలు

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, అక్టోబర్ 26 : జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా శనివారం పాలమూరు యూనివర్సిటీలో గణితశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో వర్సిటీ స్థాయి వ్యాసరచన, ఉపన్యాస, క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పీయూ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రకిరణ్ హాజరై జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఈ పోటీల ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత పెరిగి వ్యక్తిగత క్రమశిక్షణ అలవడుతుందన్నారు. వ్యాసరచన పోటీల్లో 28 మంది, వక్తృత్వ–20, క్విజ్ 28 మంది విద్యార్థులు పోటీ పడ్డారు. కార్యక్రమాల్లో డా.కిశోర్, డా.కుమారస్వామి, డా.రవీందర్ పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

● ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

ఊట్కూర్, అక్టోబర్ 26: రైతులు పండించిన పంటను మధ్యదళారులకు అమ్మి మోసపోవద్దని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సూచించారు. శనివారం మండలంలోని విజయ కాటన్ ఇండస్ట్రీలో సీసీఐ ద్వారా ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తి, వరి ధాన్యం పండించిన రైతులకు గిట్టుబాటు ధర అందించేందుకు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. జిల్లాలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్‌సుధాకర్, నారాయణపేట మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి, వైస్ చైర్మన్ హన్మంతు, యార్డ్ కార్యదర్శి భారతి, పీఏసీసీఎస్ చైర్మన్ బాల్‌రెడ్డి, ఏవో గణేశ్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు చంద్రకాంత్ గౌడ్, విగ్నేశ్వర్ రెడ్డి, గోపాల్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, శివ రామరాజు పాల్గొన్నారు.

సింగిల్ విండో చైర్మన్‌కు మాజీ మంత్రి పరామర్శ

వెంకటయ్యను పరామర్శిస్తున్న మాజీ మంత్రి

హన్వాడ, అక్టోబర్ 26 : హన్వాడ మండలం సింగిల్ విండో చైర్మన్ వెంకటయ్య జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ దవాఖానలో అనారోగ్యంతో చికిత్స పొందుతుండగా శనివారం మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఆయనను పరామర్శించారు. పార్టీ కార్యకర్తకు ఎలాంటి ఆపద వచ్చిన పార్టీ అండగా ఉంటుందని కార్యకర్తలు ఆధైర్యపడొద్దని మాజీ మంత్రి శ్రీనివాసగౌడ్ అన్నారు. ఆయన వెంట మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

అక్రమ కేసులను బనాయించిన అధికార పార్టీ నేతలు

మహబూబ్‌నగర్, అక్టోబర్ 26 : ఆక్రమ కేసులను బనాయిస్తున్నారని బీఆర్ఎస్ నేతలు మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ జానకి ఫిర్యాదు చేశారు. శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలోని ఎస్పీని మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, లక్ష్మారెడ్డి, ఎంఎల్‌సీ నవీన్ రెడ్డి, ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, ఆంజయ్ యాదవ్ కలిశారు. శ్రీకాంత్ గౌడ్‌పై ఆక్రమంగా రాజకీయ ఒత్తిడ్లతో కేసు పెట్టారని ఇలాంటి ఘటనపై చర్యలు తీసుకోవాలని కోరారు. కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ నాయకులపై కక్ష్యపూరితంగా అక్రమంగా కేసులు పెడుతున్నారని తెలిపారు.

ఉపాధి హామీ పనుల పరిశీలన

మహ్మదాబాద్ అక్టోబర్ 26 : మండలంలోని సంగాయిపల్లి, ముకర్ల బాచ్ గ్రామాల్లో శనివారం ఎంపీడీవో దేవన్న ఉపాధి హామీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే నెలలో ఎన్ఎంఎంటీం మండలంలోని పలు గ్రామాలను సందర్శిస్తారని అందులో భాగంగా ఉపాధి హామీ పనులను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. అనంతరం గ్రామ పంచాయతీలో పలు రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీవో నరేందర్‌రెడ్డి, ఏపీవో హరిచంద్రుడు, పంచాయతీ కార్యదర్శి వెంకటమ్మ, ఫీల్డ్ అసిస్టెంట్ చందర్ పాల్గొన్నారు.

వ్యాపారుల సమస్యల పరిష్కారానికి కృషి

ప్రమాణ స్వీకారం చేస్తున్న నూతన వ్యాపార సంఘం సభ్యులు

నవాబ్‌పేట, అక్టోబర్ 26 : వ్యాపారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని నవాబ్‌పేట దగ్రేన్, సీడ్స్ మర్చెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు బచ్చు బాలరాజ్ తెలిపారు. మండల కేంద్రంలోని బాలాజీ మార్కెట్ యార్డు మర్చెంట్ అసోసియేషన్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాన్ని శనివారం మార్కెట్ యార్డు ఆవరణలో ఘనంగా నిర్వహించారు. అధ్యక్షుడిగా బాలరాజ్, ప్రధాన కార్యదర్శిగా లక్ష్మణ్‌కుమార్, గౌరవ అధ్యక్షుడిగా ప్రేమ్‌సుధాకర్, ఉపాధ్యక్షుడిగా చంద్ర మౌళి, కోశాధికారిగా రాఘవేందర్, ఉప కార్యదర్శిగా సిద్దిరాములెడ్డి, సలహాదారులుగా శివకుమార్, నర్సిములు, రమేశ్, ఈసీ మెంబర్స్‌గా రవికుమార్, శశికుమార్, రాఘవేందర్, యాదయ్య, శంకర్‌తోపాటు మరో పది మంది సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అధ్యక్ష కార్యదర్శులు బాలరాజ్, లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ మార్కెట్ యార్డులో వ్యాపారుల సమస్యల పరిష్కారం తోపాటు రైతులకు ఎలాంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో వ్యాపారులు నర్సింహులు, నరేశ్‌కుమార్, విజయ్‌కుమార్, కృష్ణ, పురుషోత్తం, కృష్ణయ్య, రాఘవేందర్, అశోక్, అనంతయ్య, శ్రీనివాస్‌రెడ్డి, భాస్కర్, శేఖర్ పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

మాగనూరు, అక్టోబర్ 26 : మండల కేంద్రంలో రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తుండగా మాగనూరు మండల ఆర్ఐ శ్రీశైలం పట్టుకున్నట్లు ఎన్ఫోర్స్‌మెంట్ డీటీ గురురాజలావు శనివారం తెలిపారు. మాగనూరు మండలం గురురావు లింగంపల్లిలో రేషన్ బియ్యాన్ని తరలిస్తున్నట్లు సమాచారం మేరకు తనిఖీ నిర్వహించగా ద్విచక్ర వాహనంపై రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న 5 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకొని మాగనూరు పోలీస్ స్టేషన్‌కు తరలించి ఎస్సై అశోక్‌బాబుకు అప్పజెప్పి కేసు నమోదు చేసినట్లు ఎన్ఫోర్స్‌మెంట్ డీటీ గురురాజారావు తెలిపారు.

జిల్లా దవాఖానలో ఖాళీలను భర్తీ చేయాలి

వైద్య సేవలపై ఆరా తీస్తున్న మాస్‌లైన్ బృందం

నారాయణపేట, అక్టోబర్ 26: జిల్లా జనరల్ దవాఖానలో ఖాళీగా ఉన్న వైద్యులు, సిబ్బంది పోస్టులను వెంటనే భర్తీ చేయాలని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ డివిజన్ కార్యదర్శి కాశీనాథ్ డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని ప్రభుత్వ జనరల్ దవాఖానను సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ పార్టీ బృందం సందర్శించింది. ఈ సందర్భంగా రోగులకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేటలోని జిల్లా దవాఖానలో రోగులకు సరైన వైద్యం అందడం లేదని, అత్యవసర సమస్యలు తలెత్తినప్పుడు మహబూబ్‌నగర్‌కు రెఫర్ చేస్తున్నారని తెలిపారు. వైద్యులు, సిబ్బందిని భర్తీ చేయడం లేదని, మందుల కొరత కారణంగా బయటికి వెళ్లి మందులు తెచ్చుకోవాల్సిన దుస్థితి నెలకొందన్నారు. జిల్లాలో ఉన్న ఏడు 108అం బులెన్స్‌లు జిల్లా ప్రజలకు సరిపోవడం లేదన్నారు. డెలివరీ పేషెంట్లకు మరుగుదొడ్లు సరిగ్గా లేక పోవడంతో జనరల్ వార్డుకు వెళ్లాల్సిన పరిస్థితులు ఉన్నాయన్నారు. రోజువారీ పెరుగుతున్న పేషెంట్లకు అనుగుణంగా వైద్యుల సంఖ్యను పెంచాలన్నారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి నర్సింహ, టౌన్ కార్యదర్శి నారాయణ, పీడీఎస్‌యూ జిల్లాఅధ్యక్షుడు సాయికుమార్, టీయూసీఐ జిల్లా సహాయ కార్యదర్శి నర్సింహ పాల్గొన్నారు.

విద్యార్థులు సన్మార్గంలో పయనించాలి

● రిటైర్డు డీఈవో విజయ్‌కుమార్

ధన్వాడ, అక్టోబర్ 26 : సమాజంలో యువకులు, విద్యార్థులు జాతిపిత గాంధీజీని ఆదర్శంగా తీసుకొని మద్యం, సిగరేట్, డ్రగ్స్ వంటి వ్యసనాలకు దూరంగా ఉండి సన్మార్గంలో పయనించాలని రిటైర్డ్ డీఈవో విజయ్‌కుమార్ సూచించారు. శనివారం ఆయన ప్రారంభించిన సత్యశోధన యాత్ర ధన్వాడకు చేరుకోవడంతో విద్యార్థులను ఉద్దేశించి మట్లాడారు. ప్రతిఒక్కరూ తప్పులు చేయడం సహజమని, తప్పుచేసినట్లు తెలిసిన తర్వాత కూడా తప్పులు చేస్తే సమాజం క్షమించదన్నారు. స్వదేశి వస్తువులను వాడాలని, చేనేత వస్త్రాలను ధరించాలని కోరారు. విద్యార్థులు తల్లిదండ్రులు ఇచ్చే డబ్బులు వృథా చేయకుండా పొదుపు చేయాలని కోరారు. గాంధీజీ, సుభాష్‌చంద్ర బోస్ అబ్దుల్‌కలాం జీవిత చరిత్రలు చదివి వారి ఆడుగుజాడల్లో పయనించాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ బాలస్వామి, శెట్టిరమేశ్, శ్రీనివాస్‌నాగర్, రామకృష్ణ, రామచంద్రయ్య, ఉదయ భాను, ఉమేశ్‌కుమార్, గోవర్ధన్‌గౌడ్, మల్లయ్య, కాశయ్య, సుదర్శన్‌గౌడ్, రవి తదితరులు పాల్గొన్నారు.

పది మందికి ఉపాధి చూపే స్థాయికి ఎదగాలి

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, అక్టోబర్ 26: మీ భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉందని ఉన్నత విద్యతో పది మందికి ఉపాధి చూపే స్థాయికి ఎదగాలని పాలమూరు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ జీఎన్.శ్రీనివాస్ విద్యార్థులకు సూచించారు. శనివారం జిల్లా కేంద్రంలోని సరోజినీ రాములమ్మ ఫార్మసీ కళాశాలలో నిర్వహించిన 23వ గ్రాడ్యుయేషన్ డేకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లక్ష్యసాధనలో మొదట మీపై మీకు నమ్మకం ఉండాలని, అప్పుడే మనోధైర్యంతో ముందుకు సాగుతూ విజయ బాటపట్టగలరని పేర్కొన్నారు. అనంతరం ఫార్మసీ ఉత్తీర్ణులైన విద్యార్థులకు పట్టాలు అందజేశారు. కార్యక్రమాల్లో కళాశాల చైర్మన్ డాక్టర్ బాలరాజు, డైరెక్టర్ శిరీష, సెక్రటరీ పద్మలత, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Hyderabadకి చెందిన R.Shravani D/o R.Shekar Naik, aged 30 years, Occ: Student R/o H.No.13-6-457/32, Gayathrinagar, Shiva Bagh, Guddimalkapur, Asifnagar, Humayunnagar, Hyderabad - **Applicant / Borrower,** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్–1 గారికి ఇట్టి ఆస్థిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్థి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్నయెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియ జేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్థిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్ నగర్ బ్రాంచ్–1 వారు షెడ్యూల్డ్ ఆస్థిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.
ఆస్థి వివరాలు: All that the part and parcel of house Plot No.19 total extent of 118 sq.yards in Sy.Nos.88/AA/EE, situated within the limits of Christianpally, Mahabubnagar.
హద్దులు : East : Pharmacy college compound, **West:** 25 ft. road, **North:** plot No.17, **South:** 15 ft. road
K. CHANDRA MOULI B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Mahabubnagar కి చెందిన Smt. Madugu Suguna W/o M. Ramchander, aged 54 years, Occ: House hold, R/o H.No.1-7-221/D2, Kothachervu Road, Mahabubnagar - **Applicant / Borrower,** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్–1 గారికి ఇట్టి ఆస్థిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్థి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్నయెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియ జేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్థిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్ నగర్ బ్రాంచ్–1 వారు షెడ్యూల్డ్ ఆస్థిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.
ఆస్థి వివరాలు: All that the part and parcel of house Plot No.55 total extent of 200 Sq.yards in Sy. Nos.1035, 1036, ward No.1, block No.7, situated at Kothachervu road, Hanuman Nagar, Mahabubnagar.
హద్దులు : East : Plot No.34, **West:** 30ft. Road, **North:** House of others on plot no.54, **South:** Plot No.56
K. CHANDRA MOULI B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Mahabubnagar కి చెందిన Gadiyaram Suryanarayana S/o Gadiyaram Laxmaiah, aged 41 years, Occ: Business, R/o H.No.1-9-103/4/B/3, Simhagiri, Mahabubnagar Municipality - **Applicant / Borrower,** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్–1 గారికి ఇట్టి ఆస్థిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్థి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్నయెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియ జేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్థిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్ నగర్ బ్రాంచ్–1 వారు షెడ్యూల్డ్ ఆస్థిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.
ఆస్థి వివరాలు: All that the part and parcel of house plot No.4 total extent of 150 Sq.yards (125.40 smts), block no.13, ward no.3, in Sy.Nos. 877 paiki/2, 877paiki/1/1, 877paiki/2/1, situated within the limits of Mahabub nagar Municipality.
హద్దులు : East : 30ft. road, **West:** Plot No.1, **North:** land of others, **South:** Plot No.3
K. CHANDRA MOULI B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Mantampet Village కి చెందిన Katravath Suresh S/o Gobrya Naik, aged 24 years, Occ: Business R/o Mangampet Thanda, Mantampet Village Mohammadabad Mandal, Mahabubnagar Dist.-**Applicant / Borrower,** K. Lalitha W/o K. Mohan, aged 36 years, Occ: House hold R/o H.No.2-3/1, Mangampet Thanda, Mantampet Village, Mohammadabad Mandal, Mahabubnagar Dist. **Co.Applicant / Property holder** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్–1 గారికి ఇట్టి ఆస్థిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్థి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్నయెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియ జేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్థిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్ నగర్ బ్రాంచ్–1 వారు షెడ్యూల్డ్ ఆస్థిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.
ఆస్థి వివరాలు: All that the part and parcel of house Plot no.65, extent 150 sq. yards, in Sy.No.261/A, situated at Yedira, Mahabubnagar.
హద్దులు : East : 25 ft. Road, **West:** Plot No.94, **North:** Plot No.64, **South:** Plot No.66
K. CHANDRA MOULI B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Gudibanda Village కి చెందిన Kampini Srinivasulu S/o Kanakaiah, aged 32 years, Occ: Driver, R/o H.No. 2-74/1, Gudibanda Village, Addakal Mandal, Mahabubnagar Dist., - **Applicant / Borrower,** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్–1 గారికి ఇట్టి ఆస్థిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్థి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్నయెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియ జేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్థిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్ నగర్ బ్రాంచ్–1 వారు షెడ్యూల్డ్ ఆస్థిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.
ఆస్థి వివరాలు: All that the part and parcel of house Plot No.6-42 total extent of 418.61 Sq.yards in Sy.No. 7/2, situated within the limits of Gudibanda Village, Addakal Mandal, Mahabubnagar Dist.
హద్దులు : East : 18